క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊదరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బొగ్గుల ప్రసాద్, కొరగోని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా సుక్క కృష్ణ, కోశాధికారిగా బోయ దయాకర్, ప్రచార కార్యదర్శిగా మీసాల లింగస్వామి, కార్యదర్శిగా ఎర్రగుంట బా బు, సహాయకార్యదర్శిగా ఆనంద్, సభ్యులుగా నర్సింహ, ధనంజి, కావ్యలను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దోనూరి దాన్‌రెడ్డి, సోమ జీతేందర్‌రెడ్డి, మురళి, రంగాపురం ప్రభాకర్, ఎస్.నర్సిరెడ్డి, ఉన్నారు. కార్యక్రమంలో మునుకుంట్ల రాజు, సుర్వి నర్సింహ, విజయ్, నర్సింహ రెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని వినతి

వలిగొండ: జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మల్లెపల్లి, లోతుకుంట గ్రామాలకు చెందిన పలువురు రైతులు గురువారం భూ సేకరణ కోసం సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులను అడ్డుకుని నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ వెంకటఉపేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గణేష్ నాయక్,ఆర్ అయి రాజేష్, సర్వేయర్ తులసి పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్‌లపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం : స్టోన్ క్రషర్‌లపై చర్య తీసుకోవాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సమీపంలోని ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సుదర్శన్, పరిధ కుమార్, మైలారం సుదర్శన్ పాల్గొన్నారు.

కృష్ణారెడ్డికి సన్మానం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో పోస్ట్ మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా భువనగిరి అసిస్టెంట్ సూపరింటెండెంట్ భూమయ్య కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, అమర్నాథ్, పోస్టల్ ఉద్యోగులు నర్సింహులు, వీరనారాయణ, యాదయ్య, పాలిశెట్టి నర్సయ్య, అంజయ్య, సురేష్, జహంగీర్, శ్రీను, కల్పన, హారిక పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి సభ్యుడు మానెగళ్ల విక్రమ్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం అయ్యప్ప సేవా సమితి సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం, రూ.17వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో అ య్యప్ప సేవా సమితి అధ్యక్షుడు భాస్కరుణి ర ఘునాథరాజు, శ్రీశైలం, నాగేశ్వర్‌రావు, నవీ న్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు ఉన్నత పాఠశాల 2002–2003 ఎస్ఎస్‌సీ బ్యాచ్ కు చెందిన చిర్రబోయిన నరేందర్ మృతి చెందాడు. అతడి కూతురు అనూష వివాహానికి నరేందర్ స్నేహితులు గురువారం రూ. 17వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఓర్సు గోపాల్, నరేష్, వెంకటేష్, బందయ్య, యాదగిరి, కృష్ణ, సంతోష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎండీ యూసూఫ్‌కు నివాళి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ పీఈటీ ఎండీ యూసూఫ్(80) బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం నేతాజీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నేతా జీ యువజన సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సంఘం అధ్యక్షుడు వంగూరి కృష్ణ, పోతగల్ల దానయ్య, బొడిగె లింగం, సాహేశ్, శెట్టి శ్రీనివాస్, నాగరాజు, బొడిగె బాబు, గునిగంటి వెంకటేశ్, ముప్పిడి శ్రీనివాస్, శంకర్, తండ రమేశ్, అరవింద్, మురళి, వంగూరి రాజు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామంలోని దుర్గాదేవి ఆలయ దశమ వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా శోభారాణి

రామన్నపేట : మండలంలెపి మునిపంపుల గ్రామానికి చెందిన గాదె శోభారాణిని కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా నియమిస్తూ గురువారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పున్న రమేష్, రవి, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, క్రిష్ణ, పెద్దులు, లింగస్వామి, సాయి పాల్గొన్నారు.

తగ్గని ఉష్ణోగ్రతలు

భువనగిరిటౌన్ : మృగశిర కార్తె ప్రారంభమై వారం రోజులు గడుస్తున్న ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. గురువారం వలిగొండలో 42.8 డిగ్రీలు, యాదగిరిగుట్ట 42.5, మోత్కూర్ 41.6, రామన్నపేట 41, బొమ్మలరామారం, ఆలేరు 40.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

గ్రామ గ్రామాన పల్లె ప్రగతి దినోత్సవం


భువనగిరి : తాజ్‌పూర్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు


చౌటుప్పల్ : బోనాలు, బతుకమ్మలతో ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి


యాదగిరిగుట్ట రూరల్: చొల్లేరులో జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ తోటకూరి అనురాధ


మోత్కూరు : పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న పాలడుగు సర్పంచ్ యాదయ్య


భూదాన్‌పోచంపల్లి : పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

భువనగిరి : తెలంగాణ రాష్ట్ర అవరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామ గ్రామాన పల్లె పగ్రతి దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో సర్పంచ్ బొమ్మారపు సురేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఎంపీఓ అనురాధ, ఉప సర్పంచ్ ర్యాకల సంతోష్‌శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, ర్యాలీలు నిర్వహించారు. అయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, వంటేరు సువర్ణ, మొగిలిపాక తిరుమల, బీమగాని రాములు, కుండె పద్మ, స్వరూప పాల్గొన్నారు.

రామన్నపేట: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రామన్నపేట మండల వ్యాప్తంగా పల్లెప్రగతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాల ఎదుట జాతీయజెండాలను ఎగురవేశారు. ప్లకార్డులతో భారీర్యాలీ నిర్వహించి పల్లెప్రకృతివనం, గ్రామనర్సరీలు, రైతువేదికలు, కంపోస్ట్ షెడ్‌లను సందర్శించారు. వేడుకల్లో సర్పంచ్‌లు గోదాసు శిరీషా, ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నర్సిరెడ్డి, అంతటి పద్మ, ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, నీల జయలక్ష్మీ, యాదాసు కవిత, కడమంచి సంధ్య, మహేందర్‌రెడ్డి, బొక్క క్రిష్ణవేణి, అండాలు, చెరుకు సోమయ్య, పిట్ట క్రిష్టారెడ్డి, బందెల యాదయ్య, కోళ్ల స్వామి, రేఖ యాదయ్య, జెల్లెల లక్ష్మమ్మ, చిల్లర కైలాసం, కాటెపల్లి సిద్దమ్మ, యాదిరెడ్డి, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, బడుగు రమేష్, దోమల సతీష్, పుష్ప, పారిజాత పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్వహించిన పల్లెప్రగతి వేడుకల్లో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందిని ట్రాక్టర్‌పై కూర్చోబెట్టి డప్పుచప్పుళ్లతో ప్రధాన వీధులపై ఊరేగించారు. అనంతరం వారిని సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ మాజీసర్పంచ్‌లు తాళ్లపల్లి సత్తిరెడ్డి, పున్న నరసింహ పాల్గొన్నారు.

వలిగొండ: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకుని వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచ్ కీసరి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనర్సింహ, పంచాయతీ కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వడ్డెబోయిన శ్రీలత, పోతిరెడ్డి స్వప్నస్కైలాబ్‌రెడ్డి, చామకూర అమరేందర్‌రెడ్డి, పన్నాల బాయమ్మ, దూదిపాల మున్నీ, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్‌గౌడ్, ఎంపీడీఓ వీరస్వామి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రాష్ట్ర దశాబిద్ద ఉత్సవాల్లో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీలు, పంచాయతీ కార్యాలయాల ఆవరణలో గ్రామ సభలు నిర్వహించారు. అనంతరం పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, ఎంపీఓ మాలిని తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలవ్యాప్తంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సభలు నిర్వహించి చెట్ల పెంపకం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను వివరించారు. పంచాయతీ కార్మికులను గ్రామ శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆడెపు ఈశ్వరమ్మ, గుంటి మధుసూదన్‌రెడ్డి, గాడిపల్లి శ్రవణ్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వాసాలమర్రిలో..

తుర్కపల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వాసాలమర్రి గ్రామంలో గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ ఉమాదేవి, ఉపసర్పంచ్ పలుగుల మధు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంస పత్రాలను అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. జిబ్లక్‌పల్లిలో పారిశుద్ధ్య కార్మికులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఎంపీడీఓ బాలశంకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వమే నేరుగా జీతాలను చెల్లించాలన్నారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను అందచేసి సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీటీసీ యాస కవిత, ఎంపీడీఓ బండారు యాదగిరి,ఉప సర్పంచ్ నవ్య, కార్యదర్శి ఆనంద్‌కుమార్ ఎల్గొన్నారు.

అడ్డగూడూరు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవికాల్వ గ్రామంలో సర్పంచ్ నారగోని అంజయ్య జాతీయ జెండా ను ఆవిష్కరించారు. చిర్రగూడూరులో నిర్వహించిన ర్యాలీలో సర్పంచ్ కమ్మపాటి పరమేష్, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, అడ్డగూడూరులో నిర్వహించిన ర్యాలీలో సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ,ఎంపీపీ దర్శనాల అంజయ్య పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర రమేష్, కార్యదర్శులు కృష్ణయ్య, గిరిబాబు, ఆంజనేయులు , శివయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని మండల ప్రత్యేక అధికారి కె.యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని పాడిచేడు, పాలడుగు గ్రామాల్లో పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించారు. పాడిచేడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలడుగులో గ్రామ పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ యాదయ్య సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, సర్పంచ్ పేలపూడి మధు, సింగిల్ విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కప్పె వెంకన్న, సోలిపురం కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు లక్ష్మి, వనజ, సుగుణమ్మ, పంచాయతీ కార్యదర్శి చిందం కిరణ్, వీరస్వామి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో పల్లెల్లో అభివృద్ధి పరుగులు

చౌటుప్పల్ : సీఎం కేసీఆర్ నాయకత్వంలో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో జరిగిన పల్లె ప్రగతి దినోత్స వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బోనాలు, బతుకమ్మలతో ర్యాలీ తీశారు. ఆయా కార్యక్రమాల్లో డీఎల్పీఓ సాధన, ఎంపీడీఓ సందీప్‌కుమార్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎంపీఓ నర్సింహ రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.


తుర్కపల్లి : ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు


రామన్నపేట: వెల్లంకిలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు


సంస్థాన్ నారాయణపురం: పుట్టపాకలో..


బొమ్మలరామారం : మర్యాలలో..


రాజాపేట : పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న నాయకులు


వలిగొండ : సంగెంలో పల్లె ప్రకృతివనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ గీతారెడ్డి


మోటకొండూర్: పంచాయతీ కార్మికురాలిని సన్మానిస్తున్న సర్పంచ్ పోతిరెడ్డి స్వప్నస్కైలాబ్


అడ్డగూడూరు : చిర్రగూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ప్రగతికి కేరాఫ్‌గా నిలిచిన తెలంగాణ పల్లెలు


పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పల్లెప్రగతి కార్యక్రమంతో తెలంగాణ పల్లెలు ప్రగతికి కేరాఫ్‌గా నిలిచాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం రామన్నపేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో రూ.20లక్షలతో చేపట్టిన గ్రామపంచాయతీ భవనం, రూ.10లక్షలతో సీసీరోడ్డు పనులు, రూ.18లక్షలతో రోడ్డు మరమ్మతులు, సూరారంలో రూ.10లక్షలతో సీసీరోడ్లు, రూ.18.50లక్షలతో చేపట్టనున్న జగ్గన్నబావిరోడ్డు మరమ్మతు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గడిచిన నాలుగేళ్లలో ప్రతి పల్లె అభివృద్ధికి రూ.కోటి నిధులు మంజూరు కావడంతో గణనీయమైన ప్రగతిని సాధించాయని తెలిపారు. మీకోసం పనిచేసే బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, సర్పంచ్‌లు పోలబోయిన అండాలు, చెరుకు సోమయ్య, బొక్క కృష్ణవేణి, మెట్టు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ దోమల సతీష్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మాధవరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మల్లేశం, త హసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, ఏఈలు గాలయ్య, ప్రశాంత్‌రెడ్డి పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో ఆయన పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగుకాల్వలు, రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ సందగళ్ల విజయసతీష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, రమేష్, వర్కాల రవి, నర్సింహ, సత్యనారాయణ, గంగరాములు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో యాదాద్రి, నల్లగొండ జిల్లాలకు చెందిన పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారులతో గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమావేశమయ్యారు. నియోజకవర్గానికి సంబంధించిన గొర్రెల పంపిణీపై సమీక్షించారు. ఇప్పటికే మంజూరైన 7వేల యూనిట్‌లను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు.

ఘనంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు


భూదాన్‌పోచంపల్లి : కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు సహకారంతో గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ. 10వేలు విలువ చేసే కార్డ్‌లెస్ మాత్ పీస్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాయ దశరథ, ఉమాశంకర్‌రావు, శ్రీశైలం, లక్ష్మీనారాయణ, కపిల్, కోటేష్, మహమూద్, భాస్కర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్ప త్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు సైదులు, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, రామచంద్రం, పాండుయాదవ్, శేఖర్, అనిల్, గణేశ్, చాందుపాష, మల్లేశం, భాస్కర్, వేణు, శేఖర్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, నవీన్‌కుమార్, సుదర్శన్, సత్యనారాయణ, పరంకుశం, ఉపేందర్, సాయి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఆలేటి అనాథ శ్రమంలో గురువారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్‌రావు సహకారంతో అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి కేసారం కృష్ణారెడ్డి, దోర్నాల రత్నం, కాలగంటి శివకుమార్, బావాండ్ల రాజు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక లక్ష్మీనర్సింహ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, ప్రధాన కార్యదర్శి సజ్జనం మనోహర్, నాయకులు కొప్పుల మధు, బిరుదు శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, అంజయ్య, సుదర్శన్, ఘట్కు శ్రీను, బట్టి రమేష్, మంద యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీఎన్ రెడ్డి, లింగ స్వామి, సత్తయ్య, కృష్ణ, శ్రీరాములు, మత్స్యగిరి, శ్రీనివాస్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలోని భరత్‌నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు కంతల శంకర్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, టిఫిన్ బాక్స్‌లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్, బొట్ల సంపత్, చంద్రగిరి, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు విడతల వారీగా ఇళ్ల పట్టాల పంపిణీ


ఎంపీడీఓ కార్యాలయంలో చిన్నారితో డ్రా తీయిస్తున్న విప్ గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇళ్లు, దుకాణాలు, ప్లాట్లు కోల్పోయిన నిర్వాసితులను ప్రభుత్వం విడతల వారీగా ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పలువురు భూ నిర్వాసితులకు డ్రా పద్ధతిలో గురువారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్ల పోచమ్మవాడలోని పాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి తులసీ కాటేజీ సమీపంలో ఉన్న కన్యకా పరమేశ్వరీ నిత్యాన్నదాన సత్రం వరకు ఇళ్లు, ప్లాట్లు కోల్పోయిన నిర్వాసితులకు సైదాపురం రెవెన్యూలోని 329 సర్వే నంబర్‌లో 172 మందికి డ్రా పద్ధతిలో పట్టాలు అందజేశామన్నారు. ఇందులో 100 గజాలు 142మందికి, 150 గజాలు 19మందికి, 200 గజాలు 5మందికి, 250 గజాలు ఆరుగురికి పట్టాలు అందించామన్నారు. కాగా.. పట్టాలు పంపిణీ చేస్తున్న క్రమంలో ఎంపీడీఓ కార్యాలయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోగా సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులో డ్రా తీసి ప్లాట్లు కేటాయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శోభన్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు, కౌన్సిలర్ గౌళికార్ అరుణ, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ పలువురు నాయకులు తదితరులున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

భువనగిరి : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. గురువారం మాసుకుంట రైదివేధిక లో తెలంగాణ అగ్రోస్ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అగ్రోస్ సేవా కేంద్రాల నిర్వాహకులలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఆర్ఎస్‌కె నిర్వాహకులు సీజన్‌కు ముందస్తుగా ప్రణాళికతో నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్ మెయింటనెన్స్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఓ దేవ్ సింగ్, అగ్రోస్ అధికారి విన్సన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ వెంకటేశ్వరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్ సీఎస్ ఫార్మ్ హబ్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అరుణ కుమారి, మురళి తదితరులు పాల్గొన్నారు.

'దివీస్' సేవలు అభినందనీయం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ అభివృద్ధికి దివీస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని 4, 5, 15వ వార్డుల్లో దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ సంస్థ సీఎస్సార్ నిధులు రూ. 57లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అంతటి విజయలక్ష్మి, ఆలె నాగరాజు, ఉబ్బు వరమ్మ, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, వెంకటేశ్వర్లు, సాయికృష్ణ పాల్గొన్నారు.

అమరుల ఆశయసాధనకు కృషిచేయాలి

యాదగిరిగుట్ట రూరల్: అమరుల ఆశయసాధనకు కృషిచేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు. మండలంలోని కమఠంగూడెం గ్రామంలో ఏనుగుల మోహనన్న వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీని నిర్వహించి ఆయన స్మారక స్థూపం వద్ద నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, చిరబోయిన రాజయ్య, సుంచు దేవయ్య, మాధవి, శశిరేఖ, ఉమ, సోమలక్ష్మి, తార, బర్మ బాబు, పాండరి, సుదర్శన్, మల్లయ్య, ఉదయ్, నర్సింగరావు, పాండు, శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వలిగొండ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇంటిపై ఐటీ దాడులు చేయడాన్ని నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె లింగస్వామి, పలుసం రమేష్, అయిటిపాముల రవీంద్ర, ప్రభాకర్ , కొండూరు వెంకటేశం, సతీష్,నరేష్, నర్సింహ, స్వామి, సత్యనారాయణ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఇంటిపై ఐటీ సోదాలు జరపడాన్ని నిరసిస్తూ మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లో ఐటీ సోదాలు జరుగుతున్న ఎమ్మెల్యే ఇంటి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, బాలచందర్, వీరునాయక్, రమేష్, నరహరి, శేఖర్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, లింగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను కలిసిన నాయకులు

యాదగిరిగుట్ట: సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి చిత్రపటం, లడ్డూ ప్రసా దం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ యన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు మధుసూదన్ రెడ్డి, ఓబీసీ చైర్మన్ ఉప్పలయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను గురువారం టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందజేశారు.